GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 199 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 10-01-2025 | పేజీలు : 3

భూ భారతి బిల్లుకు గవర్నర్ ఆమోదముద్ర

టీ మీడియా,జనవరి 9,హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టానికి ఆమోద ముద్ర పడింది. భూభారతి చట్టానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది.గవర్నర్ ఆమోదించిన భూభారతి బిల్లు కాపీని గురువారం సచివాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తామన్నారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రెవెన్యూ చట్టం -2020 వల్ల తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలు, రైతులు అనేక సమస్యలు ఎదుర్కోన్నారు .

24 గంటల నాణ్యమైన విద్యుత్తు

- అన్నపూర్ణ జిల్లాగా పాలమూరు
- ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో పాటు మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇస్తాం.పాలమూరు జిల్లాను అన్నపూర్ణ జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు ఇతర ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తాం.వనపర్తి జిల్లాలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రెండు విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభిచుకోవడంతో పాటు 7 విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం భట్టి విక్రమార్క వనపర్తి జిల్లాలో పర్యటించి రూ. 23.30 కోట్ల నిధులతో రెండు విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం, మరో 7 విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో రూ. 2.06 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం , గోపాల్పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో రూ.1.96 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వనపర్తి పట్టణం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు వనపర్తి మండలానికి చెందిన కాశీంనగర్, నాగవరం, మెట్టుపల్లి, చిననగుంట పల్లి, పెద్దమందడి మండలానికి సంబంధించిన పామిరెడ్డిపల్లి, గోపాల్పేట మండలం తాడిపర్తి, శ్రీరంగాపురం మండలానికి సంబంధించిన నగరాల ఉప విద్యుత్ కేంద్రాలను శంఖుస్థాపన చేశారు. అదే విధంగా ట్రాన్స్ఫార్మర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న 50 మంది రైతులకు 50 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు.అనంతరం వనపర్తి జిల్లా ఐడిఓసి పైన పునరుద్ధరణీయ విద్యుత్ శక్తిని సృష్టించేందుకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్లల్లో ఉత్పత్తిని దుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో నేడు రెండు విద్యుత్ ఉప కేంద్రాలను ప్రారంభించడంతోపాటు మరో ఏడూ విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో విద్యుత్ తీగలు లైన్ మార్చడం, స్తంభాలు మార్చడం వంటింకార్యక్రమాలకి ఇప్పటికీ రూ. 45 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు భరోసా పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రతి వ్యవసాయ యోగ్యమైన భూమికి సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు క్యాబినెట్లో ఆమోదం తీసుకోవడం జరిగింది అన్నారు. జనవరి 26 నుండి అర్హులైన ప్రతి రైతుకు 12 వేల రూపాయలు రైతు భరోసాగా ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా ఎవరైనా రుణమాఫీ కానివారు ఉంటే వారికి సైతం రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఉన్నా రైతాంగానికి ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత విద్యుత్తు అనేది అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ట్రాన్స్ఫార్మర్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి ఆర్థిక శాఖ మంత్రి హామీతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అయిదు సంవత్సరాల్లో లక్ష కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని హామి ఇచ్చారని గుర్తు చేశారు. లక్ష కోట్ల నిధులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రైతులకు ఇరిగేషన్ ఎంత ముఖ్యమో విద్యుత్ అంతే ముఖ్యమని చెప్పారు. ఈనెల చివర్లో జిల్లాలో భారీ రుణ మేలా, భారీ జాబ్ మేళ, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే వనపర్తి జిల్లాలో విద్యుత్ సమస్యల నివారణకు రూ. 40 కోట్లు మంజూరు చేశారని నేడు మరో 24 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రాలకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేసినందున ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో 14 సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని వాటిని స్వంత భవనాలు నిర్మించుకునేందుకు రూ. 92 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెబ్బేరు లో ఒక సబ్ స్టేషన్, 30 పడకల వైద్య ఆరోగ్య కేంద్రం, ఘనపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీ ని గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పడిన సంవత్సర కాలంలో రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి రూ. 78 వేల కోట్లు ఖర్చించేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, , మహబూబ్నగర్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ సీఈ యు. బాలస్వామి, డైరెక్టర్ నందకిషోర్, ఎస్ ఈ రాజశేఖరం, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి

- 13 నుంచి 23 వరకు వి బ్రిస్టేన్, దావోస్ పర్యటన

టి మీడియా, జనవరి9, హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. ఈనెల జనవరి 13వ తేదీ నుంచి 23 వరకు సింగపూర్, స్విట్జర్లాండ్, బ్రిస్బేన్, దావోస్ దేశాల పర్యటనకు వెళ్లాల్సి ఉందని సీఎం ఏసీబీ కోర్టును కోరారు. ఈ అంశాన్ని పరిశీలించిన న్యాయస్థానం, రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చింది.గతంలో ఓటుకు నోటు కేసు బెయిల్ సందర్భంగా పాస్‌పోర్టును సీఎం రేవంత్? రెడ్డి కోర్టుకు అప్పగించారు. ప్రస్తుతం విదేశాలకు వెళ్లాల్సి ఉందని తన పాస్‌పోర్టును 6 నెలలు ఇవ్వాలనే సీఎం అభ్యర్థనకు కూడా ఏసీబీ కోర్టు అంగీకారం తెలిపింది. తిరిగి 2025 జులై 6వ తేదీ లోపు పాస్‌పోర్టు తిరిగి అప్పగించాలని రేవంత్‌రెడ్డిని ఏసీబీ కోర్టు ఆదేశించింది.ఆస్ట్రేలియా పర్యటన రద్దు : ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి విదేశీ పర్యటనలో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఆస్ట్రేలియా పర్యటన పూర్తిగా రద్దయ్యింది. ఈ నెల 14న సీఎం దిల్లీ వెళ్లనున్నారు. 15, 16 తేదీల్లో దిల్లీలో పర్యటించనున్నారు. 15వ తేదిన దేశ రాజధాని దిల్లీలో జరగనున్న ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో : అనంతరం 17వ తేదీన సీఎం దిల్లీ నుంచి నేరుగా సింగపూర్ వెళ్లనున్నారు. 17, 18వ తేదీల్లో రెండ్రోజుల పాటు సీఎం రేవంత్? రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తారు. అక్కడ నుంచి 19వ తేదిన దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో పాల్గొంటారు. జనవరి 24వ తేది వరకు సీఎం దావోస్ పర్యటనలో ఉంటారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కాగా ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్?లో క్రీడా పాలసీని అధ్యయనం చేయడానికి వెళ్లే ముఖ్యమంత్రి బృందం పర్యటన ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవ వేడుక నేపథ్యంలో క్యాన్సిల్ అయ్యింది. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ప్రకటించింది.

కుప్పకూలిన పవర్ ప్లాంట్ చిమ్నీ

- 30 మంది సజీవ సమాధి

టీ మీడియా,జనవరి 9,ముంగేలి :

ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 9 మంది సజీవ సమాధి అయ్యారు. ముంగేలి జిల్లాలో గురువారం(జనవరి 9) సాయంత్రం బాల్కో థర్మల్ పవర్ ప్లాంట్‌లో నిర్మాణంలో ఉన్న చిమ్నీ కుప్పకూలింది. సర్గావ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంబోడ్ ప్రాంతంలోని కుసుమ్ ప్లాంట్‌లో చిమ్నీ కూలిపోవడంతో 30 మంది సమాధి అయ్యారు. వీరిలో 9 మంది మృతి చెంది ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే చిమ్నీలోని శిథిలాల నుంచి ఇద్దరు వ్యక్తులను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారుల బృందం సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టి శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.ముంగేలి జిల్లాలోని బిలాస్‌పూర్-రాయ్‌పూర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న రాంబోడ్ గ్రామంలోని కుసుమ్ ప్లాంట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ప్లాంట్‌లో ఉంచిన వస్తువుల నిల్వ ట్యాంక్ ఒక్కసారిగా పడిపోవడంతో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు అందులో చిక్కుకున్నారు. దాని శిథిలాల కింద 30 మంది కూలీలు సమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు, అధికారులకు సమాచారం అందించారు. భారత్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ నిర్మాణంలో ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్‌లో సి ఇ ఎఫ్ సి ఓ కంపెనీ ఏర్పాటు చేస్తున్న చిమ్నీ కుప్పకూలింది. ఈ సమయంలో దాదాపు 300 మంది కార్మికులు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ అశోక్ అగర్వాల్ తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే సర్గావ్ పోలీస్ స్టేషన్ బృందం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది.

ఘటన తీవ్రతను గమనించిన జిల్లా ఉన్నతాధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు, అగ్నిమాపక దళం, రెస్క్యూ టీమ్ సహాయక చర్యల్లో నిమగ్నమైంది. ఇప్పటి వరకు శిథిలాల నుంచి ఇద్దరిని బయటకు తీశారు. గాయపడ్డ వారిని ఆసుపత్రిలో చేర్చారు. అయితే ఇప్పటి వరకు 9 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు భావిస్తున్నారు. మరోవైపు మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు.

4 ప్రశ్నలను 40 రకాలుగా అడిగారు

- ఏసీబీ విచారణపై కేటీఆర్
- ఎన్నిసార్లు పిలిచినా హాజరవుతానని వెల్లడి

టి మీడియా, జనవరి9, హైదరాబాద్ బ్యూరో:

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణ ముగిసింది. సుమారు ఆరున్నర గంటల పాటు కేటీఆర్?ను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఏసీబీ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని కేటీఆర్ మీడియాకు తెలిరు. అధికారులకు అన్ని విధాలా సహకరించానని, విచారణకు ఎన్ని సార్లు పిలిచినా, హాజరవుతానని తెలిపారు. ఇదొక చెత్త కేసు అని దర్యాప్తు అధికారులకు తెలిపినట్లు కేటీఆర్ చెప్పారు. ప్రశ్నలనే 40 రకాలుగా ప్రశ్నించారని ఎద్దేవా చేశారు. ఏసీబీ అధికారులు కొత్త ప్రశ్నలు ఏమీ అడగలేదన్నారు. ఇది రాజకీయ కక్షపూరిత కేసు అని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. పైసలు పంపాను అని తానే చెబుతున్నానని, ఆ డబ్బులు వచ్చాయని వాళ్లు చెబుతున్నారని, అలాంటప్పుడు ఇందులో అవినీతి ఎక్కడ జరిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. సాయంత్రం 5.15 సమయంలో కేటీఆర్ ఏసీబీ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు.విచారణ సమయంలో కేటీఆర్ వెంట న్యాయవాది రామచంద్రరావు కూడా ఉన్నారు. కేసు దర్యాప్తు అధికారి డీఎస్పీ మజీద్ ఖాన్ కేటీఆర్‌ను విచారించారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ విచారణను పర్యవేక్షించారు. ఈ విచారణను వేరే గది కేటీఆర్ న్యాయవాది రామచంద్రరావు చూసేలా ఏర్పాట్లు చేశారు.

డీసీపీపై సీరియస్

విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం వెలుపల కేటీఆర్? మీడియాతో మాట్లాడుతుండగా డీసీపీ విజయ్ కుమార్ అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించారు. దీనిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడితే మీకే నష్టమని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు వెళ్లారు.

"ఏసీబీ వాళ్లు 82 ప్రశ్నలు అడిగారు. అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు. రేవంత్‌రెడ్డి బలవంతంగా కేసు పెట్టించారని ఏసీబీ అధికారులకు కూడా అర్థమైంది. అవినీతి చేస్తే రేవంత్ రెడ్డే చేస్తారు. మేం చేయమని కుండబద్దలు కొట్టి చెప్పా. ఇలాంటి కేసులు వంద పెట్టినా ఎదుర్కొంటామని చెప్పా. ఎన్ని కేసులు పెట్టినా ప్రజాసమస్యలపై మాట్లాడుతూనే ఉంటాం. ఇదొక లొట్టపీసు కేసు అని మళ్లీ మళ్లీ చెబుతున్నా. అవినీతి ఎక్కడుందని అడుగుతుంటే అధికారులే నీళ్లు నములుతున్నారు. పైసలు పంపాను.. అని నేనే చెబుతున్నాను. డబ్బులు వచ్చాయని వాళ్లు చెబుతున్నారు. అవినీతికి ఆస్కారం ఎక్కడ ఉందని అడిగాను.

తిరుపతి ఘటనపై సర్కార్ సీరియస్

- ముగ్గురు అధికారులపై వేటు
- మృతి చెందినటుంబాలకు రూ.25 లక్షలు

టీ మీడియా,జనవరి 9,అమరావతి:

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ క్రమంలోనే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారు. డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఎస్పీ సుబ్బారాయుడు, ఏఈవో గౌతమిని బదిలీ చేశారు. తొక్కిసలాట ఘటనపై జ్యుడిషియల్ విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5లక్షలు, గాయపడిన మరో 33 మందికి ఒక్కొక్కరికి రూ. 2లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా క్షతగాత్రులు కోలుకునే దాకా ప్రభుత్వ ఖర్చుతో వైద్యం చేయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే 35 మందికి శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని చంద్రబాబు తెలిపారు.వైకుంఠ ఏకాదశి, ద్వాదశి 2 రోజులే కానీ 10 రోజులు ఎందుకు చేశారో తెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ అంశాన్ని ఆగమ శాస్త్రాలు అంగీకరిస్తాయో లేదో కూడా తెలియదన్నారు. స్వామివారు వెలసినప్పటి నుంచి ఉన్న సంప్రదాయాలను ఉల్లంఘించడం సరికాదన్న చంద్రబాబు.. దీనిపై ఆగమ పండితులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

తప్పు జరిగింది..క్షమించండి

- దేవాలయాల్లో ప్రక్షాళన అవసరం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

టీ మీడియా,జనవరి 9,తిరుపతి :

తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "తప్పు జరిగింది.. క్షమించండి.. ఇంతమంది అధికారులున్నా ఆరుగురి ప్రాణం పోవడం సరికాదు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, జేఈవో వెంకయ్య చౌదరి మధ్య గొడవలున్నాయిఅని అన్నారు. మనుషులు చనిపోయారని, ఇది ఆరచే సమయమా అంటూ తన అభిమానులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తిరుమల వైకుంఠ ద్వార దర్శనానికి సరైన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత టీటీడీ అధికారుల తప్పు ఉందన్నారు. దీనికి బాధ్యత తీసుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జరిగిన దానికి చేతులు జోడించి క్షమాపణ కోరుతున్నానన్నారు. క్షతగాత్రుల కుటుంబాలకు టీటీడీ బోర్డ్ మెంబర్లు స్వయంగా వెళ్లి క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. కొంత మంది పోలీసులు కావాలని చేసినట్టుగా క్షతగాత్రులు చెప్తున్నారు. పోలీసులు కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు నా దృష్టికి వస్తోంది. మరోవైపు కుట్రకోణాన్ని కూడా పరిశీలిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు. పోలీసుల ఉదాసీనతపై సీఎంతో పాటు డీజీపీ దృష్టికి తీసుకెళ్తానన్న పవన్ కల్యాణ్, టీటీడీ ఈవో, అడిషనల్ ఈవో, పాలకమండలికి మధ్య సమన్వయం లేదని తెలుస్తోందన్నారు. దేవాలయాల్లో ప్రక్షాళన అవసరమని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదుల కోసం వెబ్‌సైట్

3లో..

స్విమ్స్ ఆసుపత్రికి సీఎం చంద్రబాబు

3లో..

సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం

● జిల్లా ఎస్పీరావుల గిరిధర్

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులు ఉండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.

పోలీసుల సూచనలు

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది. వనపర్తి జిల్లాలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతారు అన్న విషయాన్ని గమనించండి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.

ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరా లను ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు ఇంటిలో సీసీ కెమెరాలు అమర్చు కొవాలని డివిఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి.

హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టంని వాడడం మంచిది. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది.

సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.

రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. సోషల్ మిడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడము మంచిది కాదు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా వనపర్తి పోలీసు వాట్సాప్ నెంబర్ 6303923200 కు సమాచారం ఇవ్వాలి.

బ్రహ్మోత్సవాలకు మాజీ మంత్రికి ఆహ్వానం

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి కొమ్ముల గట్టు శ్రీశ్రీశ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జనవరి 14 నుంచి 19 వరకు జరుగుతాయని ఆలయ కమిటీ అర్చకులు, సభ్యులు తెలియ జేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డిని రావుల.చంద్రశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్,పూజారి. శ్రీనివాసులు,నరేష్ కుమార్,వార్డ్ మెంబెర్స్ యాదగిరి,రాములు యాదవ్,అబ్బా.కృష్ణయ్య, ఉందే కోటి.నాగేంద్రం తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టులను ఖండించిన పట్టణ అధ్యక్షులు బచ్చురాము

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుని బచ్చురాము ను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే, తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు ఏమి నిధులు తెచ్చినావని వనపర్తి జిల్లాకు ఏమి నిధులు ఇచ్చినావని ఏమి ఘనకార్యం చేసినావని వస్తున్నావు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టిన రోజు వేడుకలు వనపర్తిలో ఘనంగా జరుపుకుంటున్నారు. వనపర్తి జిల్లాను అభివృద్ధికి చేసి ఇంకా ఘనంగా జరుపుకోవాలని సూచించారు. వనపర్తికి ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీల అమలు చేసిన తర్వాత సంబరాలు చేసుకోండి తుంగలో ఆరు గారంటీలు తుంగలో తొక్కిన తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి సర్కార్కేవలం హంగు ఆర్భాటాలతో ప్రజాధనం నిరుపయోగంగ చేయడానికి మాత్రమే తప్ప వనపర్తికి వెలగబెట్టింది ఏమీ లేదు అన్నారు గతంలో ముగ్గురి మంత్రులను తొలకొచ్చి శిలాఫలకాలు వేసి ప్రజాధనాన్ని నిరుపయోగ చేసిన ఘనత తూడి మేగారెడ్డి, డిప్యూటీ సీఎం ముఖ్యమంత్రి వనపర్తికి ప్రజలకు ఏమి నిధులు ఇచ్చినావని వనపర్తి వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఈనాటి వరకు ఉత్తి మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అబద్ధాలు మాటలు చెప్పి పబ్బం కడుక్కుంటున్నా తెలంగాణ రేవంత్ రెడ్డి సీఎం వెంబడి దిగిపోవాలని వనపర్తి పట్టణ బిజెపి శాఖ కోరడం జరిగింది. దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొమ్ము సామెల్ , బిజెపి నాయకులు బాబురావు, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, బిజెపి నాయకులు రాయిగడ్డ రఘు వెంకటస్వామి లను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

అవోప మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అవోప మహిళా సంఘం అధ్యక్షురాలు లగిశెట్టి శైలజ, ప్రదాన కార్యదర్శి దోమ సంగీత, కోశాధికారి బి శిరీష, ఉపాధ్యాక్షులు లావణ్య ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు . మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనేవారు తమ రంగులను ముగ్గును వెంట తెచ్చుకోవాలని వారు కోరారు . ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు 798152 7172, 9492 35 45 11, 798 973 7776 నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు. ముగ్గుల పోటీలో పాల్గొనే వారికి మొదటి విజేతకు 4000 రూపాయలు, రెండో విజేతకు 3000 రూపాయలు, మూడవ విజేతకు 2000 వేల రూపాయలు కన్సోలేషన్ బహుమతి ద్వారా ఒకరికి 1000 రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే మహిళలందరికీ బహుమతి ఉంటుందని వారు పేర్కొన్నారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఎవరైనా పాల్గొన వచ్చునని సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని ఆవోపా జిల్లా అధ్యక్షురాలు లగిశెట్టి శైలజ అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు.

టీ మీడియా 2025 క్యాలెండర్ని ఆవిష్కరించిన సీఐ

టీ మీడియా, జనవరి 9, రామగుండంరామగుండం:

పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం క్రైమ్ రిపోర్టర్ వినయ్, గోదావరిఖని రిపోర్టర్ ముక్కెర శ్రీనివాస్,ఏఎస్ఐ వ్యవస్థా శ్రీను,హెడ్ కానిస్టేబుల్ కృష్ణారెడ్డి,మహిళా కానిస్టేబుల్ మల్లేశ్వరి, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ల నియామకం

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ సంఘటన పర్వ్ లో భాగంగా వనపర్తి జిల్లా లోని ఏడు మండలాలకు నూతన మండల అధ్యక్షులు ఏడు మండలాల జిల్లా కౌన్సిల్ మెంబర్లను భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ నియమావళి ప్రకారం ఎన్నిక చేసినట్లు బిజెపి రాష్ట్ర నాయకులు సంస్థాగత ఎన్నికల వనపర్తి జిల్లా రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి సహ రిటర్నింగ్ అధికారి అక్కల రామన్ గౌడు లు ప్రకటించడం జరిగింది.

మండల అధ్యక్షులు వనపర్తి రూరల్. సంద వెంకటేష్,పెబ్బేరు మున్సిపాలిటీ కావలి క్రాంతి. బీసీవాల్మీకి,

పెబ్బేరు రూరల్ – ఏ.నాగరాజు , శ్రీరంగాపురం – ఎన్.విష్ణువర్ధన్,పెద్దమందడి – ముప్పూరి చెన్నయ్య ,గోపాల్పేట–పి. తిరుపతిరెడ్డి ,ఖిల్లా గణపురం –ఏ.బుచ్చిబాబు గౌడ్

జిల్లా కౌన్సిల్ మెంబర్లు

వనపర్తి రూరల్ – పి. బాలరాజు ,పెబ్బేరు మున్సిపాలిటీ ఎస్ రంగస్వామి గౌడ్. గౌడ్ ,పెబ్బేరు రూరల్ –ఎన్. నారాయణ. బిసి? వాల్మీకి,శ్రీరంగాపురం– జి.వెంకటస్వామి .ముదిరాజ్,పెద్దమందడి– రామ్ నరేష్ యాదవ్ బీసీ యాదవ్,గోపాల్ పేట– మల్లికార్జున శర్మ.ఖిల్లా గణపురం డి సత్యనారాయణ బీసీ వడ్డెర జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్రెడ్డి మాట్లాడుతూ పార్టీఆదేశానుసారం పార్టీ విస్తరణ లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తూ క్రియాశీల సభ్యత్వం కలిగిన నాయకులను పార్టీ ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నిక చేయడం జరిగిందని నూతన మండల అధ్యక్షులు , జిల్లా కౌన్సిల్ మెంబర్లు క్షేత్రస్థాయిలో బీజేపీ బలపడే విధంగా కృషి చేయాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

ఉప ముఖ్యమంత్రిని శాలువాతో సన్మానించిన మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఘనంగా సన్మానించిన మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్.పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు చేయడానికి వచ్చిన ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క వారిని కలిసిన ఆనందంలో వారికి ఘనమైన స్వాగతం తెలిపి శాలువాతో సత్కరించి, పూలో బొకే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆప్యాయంగా సతీష్ బాగున్నావా అంటూ ప్రలుకరించడం, అఖిలపక్ష ఐక్యవేదిక ఉందా అంటూ నవ్వుతూ పలకరించారు. మా అభిమాన అన్నలు మల్లు రవి, భట్టి విక్రమార్క లను ఒకే వేదికపై మళ్ళీ చూస్తూ సంతోషించడం జరిగింది. అని సతీష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని, ఎంపీ మల్లు రవిని, సన్మానించడం జరిగింది.

ముగ్గుల పోటీలు మేధాశక్తి దోహదపడతాయి

టీ మీడియా,జనవరి 9,గోదావరిఖని :

గోదావరిఖని మార్కండేయ కాలనీలోని,శ్రీ లిటిల్ జూనియర్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో గురువారం ప్లే స్కూల్ విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్,అంజనిపుత్ర ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ గుర్రాల సురేష్,పాఠశాల కరస్పాండెంట్ రేణిగుంట తిరుపతి,హాజరై మాట్లాడారు...రంగోలి అనేది సంస్కృత పదం రంగవల్లి నుంచి వచ్చింది. రంగ్? అంటే రంగు అవల్లి అంటే వరుసలు గీతలు అని అర్థం.ఇంటి ముందు ముగ్గు పెడితే మంచి జరుగుతుందని,ఇంట్లోకి అతిథులకు ఆహ్వానించడానికి గుర్తు అని చెప్తుంటారు. ముఖ్యంగా సిరిసంపదలనిచ్చే లక్ష్మీ దేవిని ఇంట్లోకి ఆహ్వానించినట్లు భావిస్తారు అని తెలిపారు.ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ముగ్గులు మహిళలోని మేధాశక్తికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మల దేవి,ప్లే స్కూల్ అధ్యాపకులు సుస్మిత,స్వప్న,వాణిశ్రీ, సుమలత,మాధవి,అనుష తో పాటు శిరీష,రంజిత్ కుమార్ యాదవ్, వెంకటేష్,కిషోర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫాతిమా పేరుతో విద్యాలయాలు స్థాపించాలి

● జనంపల్లి వినోద్ కుమార్

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డు మదీనా నగర్ కమాన్ లో బహుజన నాయకులు ఏర్పాటు చేసిన షేక్ ఫాతిమా జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఎస్పీ దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జనంపల్లి వినోద్ కుమార్. ఈ సందర్భంగా షేక్ ఫాతిమా కి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశపు ముస్లిం మహిళలకు , ఇతర సామాజిక వర్గాల మహిళలకు సావిత్రిబాయి పూలే తో కలిసి ఉపాధ్యాయురాలిగా సేవలు అందించారని, మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు చేస్తున్న సంఘసంస్కరణలో తోడ్పాటున అందించారనీ ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం బహుజనులుగా మన అందరి బాధ్యత బాధ్యత అని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. సంస్కర్తగా, సామాజికంగా అనేక ఉద్యమాలు సంస్కరణలు చేయడంలో కృషి చేశారు. షేక్ ఫాతిమా ఆధునిక భారతదేశ తొలి ముస్లిం టీచర్ అనే విషయం సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేకి రాసిన లేఖలో బయటపడింది. మహిళలకు పాఠశాలలు పెట్టేందుకు, కులవివక్షను వ్యతిరేకిస్తున్న పూలే దంపతులను జ్యోతిబా తండ్రి వెళ్లగొట్టినప్పుడు వారికి ఆశ్రయం ఇవ్వడమే గాక తమ ఇంటిలోని ఒక భాగాన్ని పాఠశాలగా ఇచ్చిన ఉదాత్తురాలు షేక్ ఫాతిమ అని ఆమెను స్మరించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షేక్ ఫాతిమా చేసిన సామాజిక కార్యక్రమాలను గుర్తించి వారి ప్రస్తావనాన్ని పాఠశాల పుస్తకాలలో చేర్చినందుకు భావితరాలకు తెలిసే విధంగా కృషిచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా షేక్ ఫాతిమా ఔదార్యాన్ని గుర్తించి ఆమె పేరున విద్యాలయాలు, కళాశాలలు , యూనివర్సిటీలు స్థాపించాలని భావితరాలకు తెలిసే విధంగా ఆమె జీవిత చరిత్రను తెలంగాణ పాఠంశాలలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణలోని మైనార్టీ గురుకులాలకు షేక్ ఫాతిమా పేరును పెట్టాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మైనార్టీ నాయకులు సలీం, లతీఫ్, ముజీబ్, అశ్వక్, ఇమ్రాన్ ఖాన్, ఖాజా కుద్బుద్దిన్, మహమూద్ హబీబ్ , యునుస్, స్టీఫెన్, కిరణ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు

మీ అభిప్రాయాలు మాకెంతో విలువైనవి

● 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు

టీ మీడియా,జనవరి 9, రామగుండం:

తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఐపీఎస్ ఆదేశాలమేరకు తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయం సేకరణ.గురువారం గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ను ఆవిష్కరించిన 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు.ఈ సందర్భంగా 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుంది. ఈరోజు ఆవిష్కరణ జరిగిన పోస్టర్ నందు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లింక్ ఓపెన్ చేసి అందులో తెలుపబడిన విధంగా ఫిర్యాదులు, ఎఫ్.ఐ.ఆర్,ఈ–చలాన్ (ట్రాఫిక్ ఉల్లంఘనలు), పాస్ పోర్ట్ ధ్రువీకరణ మరియు ఇతర అంశాల పై ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు.ప్రజల అభిప్రాయాలు తమకు ఎంతో విలువైనవని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు తెలిపారు.

సంక్రాతి పండుగకి ఉరికెళ్తున్నారా...

● పోలీస్ వారి సూచనలు పాటించండి

● రామగుండం కమిషనరేట్

టీ మీడియా,జనవరి 9,గోదావరిఖని :

సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ,ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

బాలికల బడులు ఏర్పాటు చేసిన ఫాతిమా

● ఘనంగా 194వ జయంతి

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ముస్లిం మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల వనపర్తి లో దేశ మొదటి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతిని ఘనంగా మాహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు .ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశ మొదటి ముస్లిం మహిళా టీచర్ సంఘసంస్కర్త విద్యావేత్త సామాజిక సంస్కరణవాది, దేశంలో ఉన్న అన్ని కులాల మతాల వర్గాల ప్రాంతాల మహిళలందరూ చదవాలని పురుషులకు సమాన స్థాయిలో అన్ని రంగాల్లో ఎదగాలని ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ కోరారు .ఈ కార్యక్రమంలో కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ,వనపర్తి జిల్లా ఎస్ ఎస్ టి రింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు ,బాలేమియా మైనార్టీ సంఘం జిల్లా నాయకుడు, విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర చారి, నాయకులు మాదవచారి సత్యం చారి. రమేష్ చారి,దళిత సంఘాల నాయకుడు మీదింటి కృష్ణయ్య,ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకటస్వామి శెట్టి, రెడ్డి సేవా సంఘం నాయకుడు రఘునాథ్ రెడ్డి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

జిల్లా అభివృద్ధికి చేసేందుకు శ్రమిస్తున్న ఎంపీ మల్లు రవి

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

ప్రభుత్వ నిధుల నుంచే కాకుండా, వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి అన్నారు.గురువారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన అనంతరం, ఎంపీ మల్లు రవి స్థానిక ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ వివిధ సంస్థల నుంచి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులు తెప్పించి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో శ్రమిస్తున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అయిన తర్వాత అతి తక్కువ సమయం ఉన్నప్పటికీ అధికారులు ఎంతో శ్రద్ధతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు సహకరించారని ప్రశంసించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్టులను సైతం వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇవే కాకుండా, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మరుగుదొడ్లు సహా ఇతర సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. త్వరలోనే వనపర్తి లో యువతకు ఉపాధి, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అనేక కంపెనీలతో త్వరలో జాబ్ మేళా నిర్వహించడంతోపాటు, లోన్ మేలా కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులను సైతం మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కు విజ్ఞప్తి చేశారు. బుద్ధారం, గణపురం కాల్వల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. బుద్ధారం స్టేజి 2, గొల్లపల్లి, ఏదుల రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి త్వరగా ప్రతిపాదనలు పంపి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 29 లేదా 30 తేదీల్లో వనపర్తి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గం లోని వీరాయిపల్లిలో వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందు

స్విమ్స్ ఆసుపత్రికి సీఎం చంద్రబాబు

- తొక్కిసలాట బాధితులకు పరామర్శ

టీ మీడియా,జనవరి 9,తిరుపతి :

తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షతగాత్రులతో సీఎం చంద్రబాబు స్వయంగా మాట్లాడారు ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే బాధితులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని... అందరి ఆరోగ్యంగా నిలకడగానే ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షతగాత్రులతో సీఎం చంద్రబాబు స్వయంగా మాట్లాడారు ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే బాధితులు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని... అందరి ఆరోగ్యంగా నిలకడగానే ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లిన చంద్రబాబు.. అక్కడ బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులతో స్వయంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తొక్కిసలాటకు కారణాలు ఏంటి అని వారిని అడిగి తెలుసుకున్నారు.స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లిన చంద్రబాబు.. అక్కడ బాధితులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులతో స్వయంగా మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తొక్కిసలాటకు కారణాలు ఏంటి అని వారిని అడిగి తెలుసుకున్నారు.

టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే

- అందుబాటులోకి మీ టికెట్

టీ మీడియా,జనవరి 9,హైదరాబాద్ బ్యూరో:

ఇక నుంచి టికెట్ ఏదైనా 'మీ టికెట్' యాప్ ఒక్కటీ మీ దగ్గరుంటే చాలు. ఆర్టీసీ, మెట్రో టికెట్లు, తెలంగాణలోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలు లభించనున్నాయి. ఇందుకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో క్యూలైన్లలో నిరీక్షించాల్సిన అవసరం లేదు. ఒకే ఒక్క క్లిక్‌తో మీసేవ రూపొందించిన టికెట్ యాప్ లో ఎంట్రీ టికెట్లను బుక్ చేసుకోవచ్చు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ(ఈఎస్డీ) రూపొందించిన అడ్వాన్స్‌డ్ 'మీ టికెట్' యాప్ ను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం(జనవరి 9) సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించారు.ప్రజలకు సుపరిపాలన అందించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ సాయంతో పౌర సేవలను ప్రజల ముంగిటకు చేరవేస్తున్నామన్నారు. ఈ ప్రక్రియలో సంబంధిత నిపుణులను భాగస్వామ్యం చేస్తున్న మంత్రి. అన్ని రకాల టికెట్ బుకింగ్స్ ను ఒకే ప్లాట్ ఫాంపైకి తెచ్చేందుకు వీలుగా ఈ యాప్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి తరహా యాప్ లను మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. ఈ యాప్ లో తెలంగాణలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మెట్రో, ఆర్టీసీ, మ్యూజియాలు, ప్లే అండ్ ఎంటర్ టైన్ మెంట్ జోన్స్ కు సంబంధించిన టికెట్లను తీసుకోవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.అంతేకాకుండా ఈ యాప్ ద్వారా జీహెచ్ఎంసీ పరిధిలోని కమ్యూనిటీ హాళ్లు, జిమ్ లు, స్పోర్ట్ కాంప్లెక్స్ లను బుకింగ్ చేసుకోవచ్చు. మీరు ఎంచుకున్న లొకేషన్ కు సమీప ప్రాంతాల్లోని చూడదగిన ప్రదేశాలుంటే.. ఆ సమాచారం కూడా యాప్ లో ఆటోమేటిక్ గా కనిపిస్తుందని మంత్రి తెలిపారు. 'ఈ యాప్ ను చాలా సులువుగా వినియోగించుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయొచ్చు. ఇతర ప్లాట్ ఫాంల మాదిరిగా ఈ యాప్ లో అదనంగా ఎలాంటి ఛార్జీలను వసూలు చేయం' అని మంత్రి వివరించారు.

తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

టీ మీడియా ,డిసెంబర్ 9 ,మక్తల్ :

రైతు భరోసా మాట తప్పడం మగానూర్ కృష్ణ మండలం లోని నిరసన కార్యక్రమం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి 12000 ఇస్తామని మాట తప్పి తప్పినందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రామోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మగానూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 9 , మాదాపురం:

మదనాపురం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో కొన్నూరు విద్యార్థి ప్రవీణ్ మరణించిన విషయంలో ఆ కుటుంబానికి న్యాయం జరగాలని,నాటి ప్రతిపక్షాల ధర్నా రాస్తారోకోతో పాటు, వనపర్తి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి భారతీయ జనతా పార్టీ తరపునచేసిన, డిమాండ్ల కృషి ఫలితమే నేడు ఆ విద్యార్థి కుటుంబంలో సోదరుడైన పవన్ కు వనపర్తి మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించడం హర్షదాయకమని మదనాపురం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వంగూరు రామకృష్ణారెడ్డి గారు తెలిపారు. ఆ కుటుంబానికి అండగా ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషియా కూడా ఇవ్వాలని ఆనాడు మేము చేసిన డిమాండ్ ను కూడా ప్రభుత్వం పరిశీలన చేయాలని కోరుచున్నాము.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ గారికి స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గారికి, ఆ కుటుంబానికి న్యాయం జరగడానికి పోరాడిన ప్రతిపక్ష పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని ఆరవ వార్డు మెట్ పల్లికి చెందిన లాలు నాయక్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ సిటీ న్యూరో సెంటర్ (హైదరాబాద్) నందు చికిత్స తీసుకుంటున్న విషయం కౌన్సిలర్ కంచె.రవి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా నిరంజన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి లాలు నాయక్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు.అదేవిధంగా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన శ్రీధర్ గౌడ్ ను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం వైద్యులు వంశీ కృష్ణ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఆదిత్య రెడ్డి

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో ఆరో వార్డ్ పీర్ల గుట్టకు చెందిన ఈమ్మరి లక్ష్మన్న అనారోగ్యంతో మరణించిన విషయం అ వార్డు కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీమత్స్యకార సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి ,ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి కి తెలుపగా స్పందించి లక్ష్మన్న అంత్యక్రియలకు 5,000 /-రూపాయలు ఆర్థిక సాయం పంపడం జరిగింది. లక్ష్మన్న కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలపాలని సూచించారు. లక్ష్మన్న కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార సెల్ అధ్యక్షుడునందిమల్లయాదయ్య,కోళ్లవెంకటేష్,గౌనికాడితిరుపతయ్య, గౌనికాడి యాదయ్య, బాలకృష్ణ, నక్కశ్రీనివాసులు, రవి ,బాల్ రాజు పాల్గొన్నారు.

టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన తాహసిల్దార్

టీ మీడియా,జనవరి 9,చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో టీ మీడియా 2025 నూతన క్యాలెండర్ ను తాసిల్దార్ ఎండి ఇక్బాల్, ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిర్దావర్ రాములు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, టీ మిడియా రిపోర్టర్ రమేష్, కార్యాలయ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

ఆలయ భూముల కౌలు చెల్లింపులు

- పట్టించుకునేది ఎవరు

టీ మీడియా,జనవరి 9,జడ్చర్ల :

మహబూబ్నగర్ జిల్లాలో పేరుగాంచిన పురాతన దేవాలయాల్లో ఒకటిగా ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గంగాపురం ఆలయానికి రావలసిన కౌలు చెల్లింపు మొండి బకాయిలు గత కొన్నేళ్ల నుంచి రావాల్సి ఉన్న రావడంలేదని, గతంలో ఎవరెవరికి కౌలు ఇచ్చారన్న వివరాల కు సంబంధించిన రికార్డులు ఆలయ కార్యాలయంలో లేకపోవడం తీవ్ర ఆరోపణలకుదారితీస్తున్నది. ఆలయానికి సంబంధించి 119 ఎకరాల భూములు గంగాపురం గ్రామంలో ఉన్నాయి. ఈ భూములకు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే వేలంపాటలో గ్రామానికి చెందినవారు దక్కించుకోవలసి ఉంటుంది, వేలంపాటలో పాల్గొనే వారికి కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయని, ఒకసారి వేలంపాటలో దక్కించుకొని కౌలు చెల్లింపు సరిగా చేస్తేనే భవిష్యత్తులో మళ్ళీ వేలం పాటలో పాల్గొనాలని నిబంధనలు ఉన్నాయి. గత ఎనిమిదేళ్ల నుంచి జరిగిన వేలంపాటలో పాల్గొన్న వ్యక్తి నేటికీ 25 వేలకు పైగా బకాయి ఉన్న నేటికీ ఆ కౌలు చెల్లింపు చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ అంశాలపై తవ్వే కొద్ది ఇంకా ఎన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో, ఆలయ నిర్వహణ లో భాగంగా అనేక అవకతవకలు జరిగినట్లు , కౌలు చెల్లింపు చెల్లింపునకు సంబంధించి రికార్డులు నమోదు చేయడంలో పూర్తి విఫలంగా వ్యవహరించినట్టు విశ్వసనీయ సమాచారం . ఇప్పటికైనా అధికారులు స్పందించి కౌలు బకాయిల పై విచారణ జరిపి మొండి బకాయిలు వసూలు చేసి ఆలయ అభివృద్ధికి దోహదపడాలని భక్తులు కోరుతున్నారు .ఈ విషయమై ఆంధ్రప్రభ రిపోర్టర్ ఆలయ ఈవో దీప్తి రెడ్డి ని సంప్రదించగా ఇటీవలే పదవి బాధ్యతలను చేపట్టానని , కార్యాలయంలో ఉన్న సమాచారం మేరకు కౌలు చెల్లింపులో జాప్యం ఎందుకు జరిగిందన్న అంశాలు ఆరా తీసి , వారికి నోటీసులు అందజేస్తామని, ప్రతి సంవత్సరం కౌలు చెల్లింపు ద్వారా దేవాలయానికి నాలుగు లక్షలకు పైగా ఆదాయం రానున్నట్లు ఆలయ ఈవోతెలిపారు.

ముగ్గులు పోటీలో ప్రతిభను చాటిన విద్యార్థులు

టీ మీడియా, జనవరి 9, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా చెలిమి సంస్థ అధ్యక్షుడు, ఆంగ్లోపాధ్యాయుడు రవి సహకారంతో ముగ్గుల ద్వారా గ్రామర్ నేర్పించే ముగ్గులు విద్యార్థినుల ద్వారా వేయించి ప్రతిభను చాటినారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా విద్యాశాఖ డీసీబీ సెక్రెటరీ ఎస్. చంద్రశేఖర్ సార్, ఏఎంఓ ఎం.మహానంది , ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్ , తెలుగు పండిత్ వ్యాఖ్యాత బి.గిరిరాజాచారి, భౌతిక శాస్త్ర పాఠశాల సెక్రెటరీ రుద్రమదేవి , సముదాయ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు,మహమ్మద్ షఫీ, గోపాల్,స్వరూప పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

టీ మీడియా,జనవరి 9, చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను మండల ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి, సందర్శించారు.వంట గదిని, స్టోర్ రూం, ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తో పాటు ఎంపీడీవో రమణా రావు, ఎంపీ ఓ రామస్వామి, తో పాటు పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

దేవాలయం నిర్మాణ స్థల పరిశీలన

టీ మీడియా, డిసెంబర్ 9 ,ఆత్మకూరు :

వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ పునః నిర్మాణ స్థల పరిశీలనకై సందర్శించడానికి విచ్చేసినశ్రీ శ్రీ శ్రీ అంబత్రయ క్షేత్రం, త్రిశక్తి పీఠం, పిఠాదిపతి, ఉపాసకులు మాననీయ డా.శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి గురువు స్థల పరిశీలన చేసి, భూమి పూజ చేశారు. ఇక్కడ గ్రామస్తులందరూ ఏకమై కలిసికట్టుగా పెద్దమ్మ గుడి నిర్మాణం చేయాలని ఈ స్థలంలో గతంలో పెద్దమ్మ దేవత శక్తి ఉన్నట్టుగా తెలుస్తుందని త్వరలో మళ్లీ ఈ ప్రదేశానికి వచ్చి పెద్దమ్మతల్లిని దర్శించుకుంటానని ఆయన అన్నారు. అనంతరం పట్టణ ప్రజలు పెద్దమ్మ తల్లి భక్తులు అందరు కలిసికట్టుగా శోభాయాత్రగా అయ్యప్ప స్వామి దేవాలయానికి బయలుదేరారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయం అద్భుతంగా కట్టారని ఆలయ ధర్మకర్తలు శ్రీధర్ గౌడ్, లక్ష్మీనారాయణ అభినందించారు. అయ్యప్ప గుడి దగ్గర భక్తులకు ఉపదేశం చేసి ప్రవచనాలు చెప్పారు. అయ్యప్ప దేవాలయం దగ్గర వచ్చిన భక్తులకు అయ్యప్ప ఆలయ కమిటీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ దంపతులు గాయత్రి రవికుమార్ యాదవ్, వల్లభ దాస్ గంగాధర్ గౌడ్, మొగిలి గంగాధర్ గౌడ్, అశ్విన్ కుమార్, వాస్తు నిపుణులు రమాకాంత్ , నాగేశ్వర్, గోపాల్ యాదవ్ మరియు పెద్దమ్మ దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం

- సెంట్రింగ్ కింద నలిగిన ఏడుగురు కార్మికులు!

టీ మీడియా ,డిసెంబర్ 9 ,రంగారెడ్డి :

జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. రాజేంద్రనగర్ పరిధిలోని బండ్లగూడలో నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్ సెంట్రింగ్ కుప్పకూలింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు, క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అతి కష్టం మీద కార్మికులను బయటకు తీసిన స్థానికులు.. ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.నిర్మాణంలో ఉన్న భవనం వద్ద స్లాబ్ కోసం సెంట్రింగ్ కొడుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా సెంట్రింగ్ కుప్ప కూలింది. ప్రమాద సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు సెంట్రింగ్ కింద ఉన్నట్టు సమాచారం. అయితే ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా, ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో స్పాట్‌కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రాణ నష్టం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు. ఎలాంటి జాగ్రత్త పాటించకుండా ఓ నిర్మాణ సంస్థ నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్మికుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదుల కోసం వెబ్‌సైట్

- ప్రారంభించిన మంత్రి పొంగులేటి

టీ మీడియా,జనవరి 9,హైదరాబాద్ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత పారదర్శకంగా అమలుచేసే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించింది. ఈ మేరకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించిన గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో సమస్యలు తలెత్తితే వెంటనే indirammaindlu.telangana.gov.in వెబ్‌సైట్‌లోఫిర్యాదు చేయవచ్చని సూచించారు. మొబైల్‌కు ఎస్ఎంఎస్ ఫిర్యాదుపై స్పందన, తీసుకున్న చర్యలను మొబైల్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం వస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఎంపీడీవో, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదు వెళ్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్న మంత్రి మధ్యవర్తులకు తావులేకుండా అర్హులకే దక్కేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

95శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి :

వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన జిల్లాల్లో 95శాతం, జీహెచ్?ఎంసీలో 88శాతం పూర్తైనట్లు వెల్లడించారు. త్వరలో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి నిర్మాణానికి అవసరమైన కార్యాచరణపై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు : తొలివిడతలో స్థలం ఉన్న వారికి ఇంటినిర్మాణం, రెండోదశలో నివాస స్థలంతో పాటు ఇళ్లు నిర్మించి ఇస్తామని పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టు వ్యవస్థ ఉండేదని, ఇప్పుడు ఆ వ్యవస్థను రద్దు చేసి లబ్దిదారులే ఇండ్లు నిర్మించుకునేలా అవకాశం కల్పించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రజాప్రభుత్వాని దేననిపునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేవారికి రూ.5లక్షల ఆర్థిక సాయం, స్థలం లేనివారి కోసం 4,50,000 ఇళ్లను నిర్మించి ఇస్తామని ప్రకటించింది. సొంత స్థలం ఉన్నవారికే మొదట ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించినందున ఇంటింటి సర్వేలో వారు ఉంటున్న ఇల్లు సొంతమా?, కిరాయిదా? అనే వివరాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్?లో సుమారు 90 శాతం మంది స్థలం లేదని తెలుపుతున్నారు.

శ్రీశైలం హుండీల లెక్కింపు

- 23 రోజుల్లో రూ.3.39కోట్ల ఆదాయం

టీ మీడియా,జనవరి 9,శ్రీశైలం :

శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జున స్వామి అమ్మవార్ల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. క్షేత్రంలోని చంద్రావతి కల్యాణ మండపంలో పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య ఆలయ అధికారులు సిబ్బందితోపాటు శివసేవకులు ఉభయ దేవాలయాలతో పాటు పరివార దేవతాలయాల హుండీలను లెక్కించారు. గత 23 రోజులుగా స్వామి అమ్మవార్లకు భక్తులు చెల్లించిన మొక్కులు, కానుకలు నగదు రూపంలో రూ.3,39,61,457 ఆదాయంగా వచ్చినటు ఈవో శ్రీనివాసరావు తెలిపారు.అదే విధంగా 139.200 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు 5.400 కేజీల వెండి ఆభరణాలు కూడా లభించాయని చెప్పారు. అలాగే, 481 యూఎస్ డాలర్లు , కెనడా డాలర్స్ 35, యూకే పౌండ్స్ 20, యూఏఈ దిర్హమ్స్ 140, మలేషియా రింగేట్స్ 15, ఈరోస్ 10, సింగపూర్ డాలర్లు 60, ఆస్ట్రేలియా డాలర్లు 60, ఖతర్ రియాల్స్ 45, జపాన్ యెన్స్ ఒకటి, సౌదీ అరేబియా కరెన్సీ 50, రోమనియా లియాస్ 10, ఉగండా షిల్లింగ్స్ 2వేలు, ఓమాన్ బైసా 600 సహా పలు దేశాలకు చెందిన కరెన్సీ హుండీ ద్వారా లభించినట్లు అధికారులు వివరించారు.